బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా

కొత్త ప్రభాకర్‌రెడ్డి త్వరగా కొలుకోవాలని కోరుతున్న దుబ్బాక నియోజకవర్గ ప్రజలు

# దుబ్బాకలో ముమ్మర ప్రచారం



చేగుంట మండలం పోతాన్‌పల్లిలో నీ పెద్ద కొడుకు కేసీఆర్ సల్లగుండ నెలనెల పింఛన్ ఇస్తుండూ, తాగెతందుకు నీళ్లు ఇస్తుండు కేసీఆర్‌కే ఓటు వేస్తాంటున్న వృద్ధురాలు



పోతాన్‌పల్లిలో ఇంటింటా ప్రచారంలో వృద్ధురాలితో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

- ఇంటింటికీ తిరుగుతూ కారు గుర్తుకు ఓటేయాలని ప్రచారం
- పాల్గొన్న సర్పంచ్‌లు, మండల ప్రజాప్రతినిధులు

చేగుంట, నవంబర్ 3: దుబ్బాక బీఆర్ఎస్ అసెంబ్లీ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డికి మద్దతుగా చేగుంట మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచ్‌లు, స్థానికులు మండల ప్రజాప్రతినిధులు ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. శుక్రవారం చేగుంట మండలంలోని పోతాన్‌పల్లి, మక్కరాజిపేట తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు రంగయ్యగారి రాజిరెడ్డి, ఎంపీపీ మాసుల శ్రీనివాస్‌తోపాటు పలువురు మండల, గ్రామ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్, తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాధించుకున్న తెలంగాణలో 9 ఏండ్లలో అనేక రంగాల్లో అభివృద్ధి చేసుకున్నామన్నారు. వృద్ధులకు వృద్ధాప్య పింఛన్, వితంతువులు, బీడీ కార్మికులకు ఇస్తున్న రూ.2016 పింఛన్‌ను రూ.5016కు పెంచనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ఇస్తున్న రూ.10 వేల రైతుబంధును రూ.16వేల వరకు పెంచుతున్నట్లు పేర్కొన్నారు. సౌభాగ్యలక్ష్మి పథకం, కేసీఆర్ బీమా ఇంటింటికీ ధీమా, గృహలక్ష్మీ వంటి పథకాల గురించి ప్రజలకు వివరించారు. గ్రామీణ ప్రజలకు ఉపయోగపడే పథకాలపై ఇంటింటా ప్రచారం చేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు, వృద్ధులు మాట్లాడుతూ కేసీఆర్ సారు సల్లంగుండాలి, సారు కారు తప్ప ఎవరికీ ఓటేయమని తెలిపారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి సారు మా బిడ్డకు లక్షా రూపాయల కల్యాణలక్ష్మి ఇచ్చిండు.. అన్న దవాఖానల నుంచి త్వరగా కొలుకోవాలని దేవుడుకి దండం పెడుతున్న.. అని ఓ మహిళ ప్రచారానికి వెళ్లి నాయకులకు తెలిపింది. నాయకులు ఇంటింటికీ వెళ్లి కారు గుర్తుకు ఓటేసి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ప్రచారంలో స్థానిక సర్పంచ్ కారింగుల సంతోషా సిద్దిరెడ్డి, తీగుళ్ల వేణుగోపాల్‌శర్మ, నాయిని రాజ్‌గోపాల్, పట్నం తానీషా, సర్పంచులు బుడ్డ స్వర్ణలతా భాగ్యరాజ్, వడ్డెపల్లి తిరుమల నర్సింహులు, కొటారి అశోక్, ఉప సర్పంచ్ సంతోష్‌కుమార్, డైరెక్టర్ గూళ్ల సిద్దిరాములు, మహ్మద్ అలీ, ఎర్ర యాదగిరి, ఊరడి యాదగిరి, లక్ష్మణ్, అన్నం రవి, మక్కరాజిపేటలో ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్, మాజీ ఎంపీటీసీ బాల్‌నర్సింహులు, యాదవరెడ్డి, రాజిరెడ్డి, బాబురావు, మైనార్టీ నాయకులతోపాటు బీఆర్ఎస్ నాయకులు యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నియమాలు పాటించాలి

- మెదక్ ఎస్పీ రోహిణిప్రియదర్శిని

మెదక్ అర్బన్, నవంబర్ 3: మానవ తప్పిదాలతోనే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని మెదక్ ఎస్పీ రోహిణి ప్రియదర్శిని శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు తమ ప్రాణాలనే కాకుండా తమపై ఆధారపడిన కుటుంబ సభ్యులను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడపాలని, అభంశుభం తెలియని తమ పిల్లలకు తీరని వ్యధ మిగల్చొద్దన్నారు. తాగి వాహనం నడిపే ప్రతిఒక్కరూ మానవ బాంబు లాంటి వారే అన్నారు. ప్రజలకు ట్రాఫిక్ నియమనిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. పోలీస్ కళాజాత బృందం, షీ టీమ్, పోలీస్ అధికారులు, సిబ్బంది స్కూళ్లు, కాలేజీలకు వెళ్లి రోడ్డు ప్రమాదాలు, మోటారు వాహనాల చట్టాల గురించి అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారన్నారు. చిన్న పిల్లలు, మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తున్నామని తెలిపారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600. NT-320535

★ CIVIL Site Engineer with Experience 5 years. Job Location: Chanda Nagar. Contact: +91 9912990546. NT-322737

BUSINESS OFFER

★ ప్లాస్టిక్ కవర్లకు ప్రత్యామ్నాయం, పర్యావరణానికి అనుకూలం. 100% ఆర్గానిక్ విలువలతో తయారవుతున్న *బయోడిగ్రేడబుల్* కవర్లను మార్కెటింగ్ చేయుటకు డిస్ట్రిబ్యూటర్లు, డీలర్లు మరియు మార్కెటింగ్ సిబ్బంది కావలెను. సంప్రదించండి: 9848211153, 9490786468. NT-320324-All

KIDNEY STONES

★ మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్ లేని హోమియో పరిష్కారం. 47 సం||, అనుభవంతో 100% గ్యారంటీ. జయసూర్య హోమియో క్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నెం. 1058, తార్నాక, సికింద్రాబాద్. Ph: 9866007924, 9550336677, 040-27000580. NT-320707

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.






మాట్లాడుతున్న మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

## మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే..

- ఇంటింటికీ సంక్షేమ పథకం అందజేస్తున్నాం
- టికెట్లు అమ్ముకుంటున్న రేవంత్‌రెడ్డి
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలను ప్రజలెప్పడో తిరస్కరించారు
- మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్

రామాయంపేట, నవంబర్ 3: మళ్లీ వచ్చేది సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వమేనని, ప్రజలు ఎప్పుడో డిసైడ్ అయిపోయారని శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రామాయంపేటకు విచ్చేసిన డిప్యూటీ చైర్మన్ రూరల్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పదేండ్ల నుంచి ఇప్పటివరకు అమలు చేసిన సంక్షేమ పథకాలను పార్టీ కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకుపోతున్నారన్నారు. సీఎం కేసీఆర్ అమలుచేస్తున్న పథకాలతో ప్రతిఒక్కరికీ లబ్ధి చేకూరిందన్నారు. ఇప్పటి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీదే మెజార్టీ ఉంటుందన్నారు. కచ్చితంగా సీఎం కేసీఆర్ నేతృత్వంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వమే వస్తుందన్నారు. కాంగ్రెస్, బీజేపీలు కల్లబొల్లి మాటలు చెప్పి ప్రజలను నమ్మిద్దామని చూస్తున్నారని, వాళ్ల మాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక దొంగకు తాళం అప్పగించిందని, పార్టీలో సభ్యత్వంలేని అనామకులకు డబ్బులు, విల్లాలు తీసుకుని పీసీసీ అధ్యక్షుడు కోట్ల రూపాయలు దండుకుని టికెట్లు అమ్ముకుంటున్నాడని ఆరోపించారు. కనీస పరిజ్ఞానం లేని వారికి టికెట్లివ్వడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. ప్రజల వద్ద ఓటు అనే వజ్రాయుధం ఉన్నదని, మూడోమారు కేసీఆర్ సీఎం కావడం పక్కా అన్నారు. కేంద్రంలోని ప్రభుత్వం ఏ ఒక్కరికీ న్యాయం చేసిన దాఖలాలు లేవన్నారు. ప్రతిపక్ష పార్టీల హామీలను ప్రజలెవరు నమ్మరన్నారు. ప్రజలకు మేలు చేసే పార్టీ బీఆర్ఎస్సేనన్నారు. సమావేశంలో రామాయంపేట ఎన్నికల ఇన్‌చార్జి శ్రీహరి యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు బండారి మహేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టి అక్షయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు మానెగళ్ల రామకిష్టయ్య, ఆయా గ్రామాల సర్పంచ్‌లు సుభాష్, మల్లేశం, ఇమానియేల్, సురేశ్, ఉమా మహేశ్వర్, అల్లుడు జగన్, గోపాల కృష్ణ, మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు సార్గు సత్యనారాయణ, మండల యూత్ అధ్యక్షుడు కుమారస్వామి, వెంకట్‌రెడ్డి రామాయంపేట మత్స్యశాఖ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# తొలి రోజు నిల్

- ప్రారంభమైన అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల పర్వం
- మెదక్ జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో దాఖలు కాని నామినేషన్లు
- 10వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ
- 13న నామినేషన్ల పరిశీలన.. 15న ఉపసంహరణ
- ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు



ఆర్‌వో కార్యాలయం ఎదుట బందోబస్తును పరిశీలిస్తున్న తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ షేక్‌లాల్ మధార్

మెదక్, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలకు శుక్రవారం నామినేషన్ల పర్వం షురూ అయ్యింది. తొలి రోజు ఒక్క నామినేషన్ కూడా దాఖలుకాలేదు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించనున్నారు. ఈ ప్రక్రియ 10వ తేదీ వరకు కొనసాగనుండగా.. 13న అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన ఉంటుంది. 15న ఉపసంహరణ గడువు ముగియనుండగా.. తుది జాబితా ప్రకటన చేస్తారు. 30న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్, డిసెంబర్ 3వ తేదీన ఎన్నికల ఫలితాల ప్రకటన ఉంటుంది. మెదక్ నియోజకవర్గ ఆర్వో కేంద్రాన్ని జిల్లా కేంద్రం ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. నర్సాపూర్ నియోజకవర్గ ఆర్వో కేంద్రాన్ని నర్సాపూర్ ఆర్డీవో కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ఎలాంటి సందేహాలు ఉన్నా అభ్యర్థులు సంబంధిత అధికారులతో తగిన సలహాలు, సూచనలు తీసుకోవచ్చని మెదక్ రిటర్నింగ్ అధికారి అంబాదాస్ రాజేశ్వర్ తెలిపారు.

### అభ్యర్థితో పాటు నలుగురికే అవకాశం

నామినేషన్ వేయడానికి వచ్చే అభ్యర్థి వెంట వెళ్లేందుకు మరో నలుగురికి మాత్రమే అవకాశం ఉంది. అభ్యర్థులను ప్రతిపాదించడానికి అదే నియోజకవర్గానికి చెందిన ఎవరైనా ఒకరు ఉంటే చాలు. ఇండిపెండెంట్ అభ్యర్థుల విషయంలో నిబంధనలు మారుతాయి. నామినేషన్ వేస్తే నియోజకవర్గానికి చెందిన పది మంది ఓటర్లు ప్రతిపాదించాల్సి ఉంటుంది. నామినేషన్ వేయడానికి ఎస్సీ, ఎస్టీలకు రూ.5వేలు, సాధారణ అభ్యర్థులకు రూ.10 వేలుగా నిర్ధారించారు. నామినేషన్లను ఆన్‌లైన్‌లోనూ వేయవచ్చని ఎన్నికల కమిషన్ పేర్కొన్నది. నామినేషన్ వేసిన తర్వాత పత్రాలను సంబంధిత ఎన్నికల అధికారికి గడువులోగా సమర్పించాల్సి ఉంటుంది.

### నర్సాపూర్‌లో..

నర్సాపూర్, నవంబర్ 3: నామినేషన్లు ప్రారంభమైన మొదటి రోజు పార్టీల అభ్యర్థులు ఆసక్తి చూపలేకపోవడంతో నర్సాపూర్‌లోని ఆర్‌వో కార్యాలయంలో శుక్రవారం నామినేషన్లు ఏమీ నమోదవలేదు. నామినేషన్ ప్రక్రియలో ఎలాంటి అవాంతరాలు జరుగకుండా తూప్రాన్ డీఎస్పీ యాదగిరిరెడ్డి, సీఐ షేక్‌లాల్ మధార్, ఎస్సై శివకుమార్ ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాటు చేశారు. అన్ని ఏర్పాట్లు చేసినట్లు రిటర్నింగ్ అధికారి శ్రీనివాసులు వెల్లడించారు.


మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
సిద్దిపేట/గజ్వేల్/తూప్రాన్/మెదక్ : 80966 77663
సంగారెడ్డి/జహీరాబాద్/నారాయణఖేడ్ : 9182777658
పటాన్‌చెరు : 80966 77657